ఈనాడు ఆదివారం
మంగళవారం, ఫిబ్రవరి 25, 2025

చీపుర్లు కట్టిన కూలీ.. లక్షలు దానం చేస్తున్నాడు!

తండ్రి హమాలీ. తల్లి కూలీ. అక్షరాస్యులు కూడా కాదు. ఉంటున్నది ఓ చిన్న గుడిసెలో. ఇలాంటి స్థితి నుంచి ఉన్నతస్థాయికి ఎదిగినవాళ్లు ఎంతోమందిని మనం చూసి ఉంటాం. బేతా వీరాస్వామి కూడా ఆ కోవలోకే వస్తాడు కానీ... ఆయన తన ఒక్కడి విజయంతోనే సంతృప్తిపడలేదు.

By Sunday Magazine Desk
Updated : 23 Feb 2025 03:00 IST

4 min read | Ee FONT SIZE



తండ్రి హమాలీ. తల్లి కూలీ. అక్షరాస్యులు కూడా కాదు. ఉంటున్నది ఓ చిన్న గుడిసెలో. ఇలాంటి స్థితి నుంచి ఉన్నతస్థాయికి ఎదిగినవాళ్లు ఎంతోమందిని మనం చూసి ఉంటాం. బేతా వీరాస్వామి కూడా ఆ కోవలోకే వస్తాడు కానీ... ఆయన తన ఒక్కడి విజయంతోనే సంతృప్తిపడలేదు. తమ ఊళ్లోని అభాగ్యులంతా బాగుపడాలని ఆశపడ్డాడు. ఆ ఆశని రెండు తెలుగు రాష్ట్రాల్లోని నిరుపేదలకు తోడ్పడే ఆశయంగా మార్చుకున్నాడు! ఏటా రూ.50 లక్షల రూపాయల ఖర్చుతో వేలాది జీవితాల్లో వెలుగులు నింపుతున్నాడు. ఆ సేవా పథం ఇది...

తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలంలోని యెర్నపాడు అనే గ్రామం వీరాస్వామిది. ఆ పల్లెలో ఓ డాబా ఇంటి పంచన మేసిన చిన్న గుడిసె వాళ్లది. తండ్రి వెంకయ్య దగ్గర్లోని పండ్ల మార్కెట్‌లో హమాలీ. తల్లి వెంకమ్మ అడవులకెళ్లి రెల్లుగడ్డి తెచ్చి చీపుర్లు కట్టి ఊరూరా తిరిగి అమ్ముతుండేది. వీరాస్వామి అక్షరాస్యులూ కాదు. అరేళ్ల రాగానే అక్కలతో కలిసి బడికెళ్లడం మొదలుపెట్టాడు వీరాస్వామి. బడికి వెళ్లడం అన్నది



పేరుకే కానీ... హాజరు తర్వాత

ఇదీ చదవండి: సాస్‌లతో వెయ్యి కోట్ల వ్యాపారం!

ముగ్గురూ తల్లితోపాటూ పనులకే వెళ్లేవారు. పొలం పనుల్లోనూ, చీపుర్లు కట్టడంలోనూ సాయపడేవారు. జిడిమామిడి సీజన్ వస్తే రోజంతా ఆ గింజల్ని ఏరి... రైతులిచ్చే పదోపరకో తీసుకునేవాళ్లు. నాలుగో తరగతిదాకా వీరాస్వామి చదువు ఇలాగే సాగింది కానీ... ఆ ఏడాదే అతనిలోని అపార జ్ఞాపకశక్తిని గమనించారు టీచర్లు.

ఏ విషయాన్నైనా ఒక్కసారి చదివితే యథాతథంగా గుర్తుపెట్టుకోగల ప్రతిభని గుర్తించారు. పోషకాహారం మాట పక్కనపెడితే... అతనికి మూడుపూటలా సరైన భోజనమూ లేదని తెలిసి ఊళ్లోనే ఉన్న సంక్షేమ హాస్టల్‌లో చేర్చారు. ఆరో తరగతిలోకి వచ్చాక సైన్స్ టీచర్ కమలమ్మ వీరాస్వామి బాగోగుల్ని చూసుకున్నారు. ఎనిమిదో తరగతి నుంచీ మరో సైన్స్ టీచర్ శేషయ్య ఆ బాధ్యతలు తీసుకున్నారు. పదో తరగతిలో స్కూలు టాపర్‌గా నిలిచాక బీమవరంలోని డీఎన్‌ఆర్ కాలేజీలో చేరాడు వీరాస్వామి. ఫీజు మఫ్లీ శేషయ్య టీచరే కడితే... కాలేజీకి వెళ్లేందుకు కావాల్సిన కొత్త బట్టల్ని స్నేహితులు కొనిచ్చారు. ఇంటర్‌లో మంచి మార్కులు తెచ్చుకున్నాక... ఉస్మానియాలో బీటెక్ మెకానికల్ ఇంజినీరింగ్‌లో సీటు సాధించాడు వీరాస్వామి. పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తూనే అక్కడ చదివాడు. ఉస్మానియాలో విద్యార్థి జీవితం వీరాస్వామిలో సామాజిక చైతన్యాన్నీ... సేవా స్ఫూర్తినీ పాదుకొల్పింది. ఇంజినీరింగ్ చదువుతున్నప్పుడే యెర్నపాడులో 'మండల నవోదయ' సంఘాన్ని స్థాపించి... తన స్నేహితుల దగ్గర నిధులు సేకరించి పేద విద్యార్థుల అవసరాల్ని తీర్చసాగాడు. సేవాపథంలో వీరాస్వామి తొలి అడుగు అదే!



'పార్డ్' ప్రారంభం...

బీటెక్ తర్వాత వీరాస్వామికి కేంద్రప్రభుత్వానికి చెందిన భారత్ యంత్ర నిగమ్ లిమిటెడ్‌లో ఉద్యోగం వచ్చింది. దాంతో అతని కుటుంబ పరిస్థితే కాదు... ఊళ్లో నడుపుతున్న ట్యూషన్ సెంటర్‌ల పరిస్థితీ మారింది. పన్నెండేళ్లపాటు ప్రభుత్వోద్యోగం చేసిన వీరాస్వామి... ఆ తర్వాత నైజీరియాలోని ఓ ప్రైవేటు సంస్థలో చేరాడు. అట్నుంచి కువైట్‌కి వెళ్లాడు. అక్కడి ఉద్యోగ జీవితం ఆయన్ని సంపన్నుడిగా చేసింది. తనకి తిండిపెట్టిన ఊరికీ తనని మలచిన అక్కడి మనుషులకీ పెద్ద ఎత్తున ఏదైనా చేయాలనుకున్నాడు. చిన్ననాటి స్నేహితులందరితో కలిసి 'ప్రగతి అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్'(పార్డ్) సంస్థని స్థాపించాడు. 2011లో దేవరపల్లి మండలంలోని ఎనభై గ్రామాల్లో ఉచిత ట్యూషన్ సెంటర్‌ల ఏర్పాటుతో సేవలకు శ్రీకారం చుట్టాడు.

ఆ తర్వాతి ఏడాది విలేజ్ నాలెడ్జ్ సెంటర్‌లు స్థాపించి... ఉచితంగా కంప్యూటర్ శిక్షణ అందివ్వడం ప్రారంభించాడు. ఇప్పటిదాకా ఆరువందల మంది ఇలా శిక్షణ పొందారు. అంతేనా, రెండు తెలుగురాష్ట్రాల్లోని తొమ్మిది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల కోసం ఆఫ్టర్ స్కూల్ ఎడ్యుకేషన్(ఏఎస్ఈ) కార్యక్రమాలని మొదలుపెట్టారు. తగినంత బోధన సిబ్బందిలేని ఈ స్కూళ్లలో 'పార్డ్' సంస్థే సొంత ఖర్చుతో టీచర్లని నియమించి ఆరేడువందల పేద విద్యార్థులకి సాయపడుతుంది. మహిళల స్వయం ఉపాధి కోసం కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాల్నీ నడుపుతున్నారు. ఇన్ని చేస్తున్నా ఓ దశలో వీరాస్వామిని 'నా తర్వాత ఈ సేవలు ఏం కావాలి?' అన్న ఆలోచన వేధించిందట. తాను చీఫ్ ఇంజినీరుగా ఉంటున్న అబుదాబీ ఆయిల్ కార్పొరేషన్ యాజమాన్యంతో ఈ విషయంపైన చర్చిస్తే- వాళ్లు తమ సీఎస్సార్ విభాగానికి ఆయన్నే హెడ్‌గా నియమించారు. దాని ద్వారా ఇటీవల దేవరపల్లి మండలం మొత్తానికీ ఉచిత అంబులెన్స్ సేవల్ని ప్రారంభించాడు! ఈ సేవలతో వీరాస్వామి ద్వారా అందుతున్న వితరణ ఏడాదికి రూ.50 లక్షలకు చేరింది. అందులో సగం దాకా ఆయన సొంత డబ్బే కావడం విశేషం!

- చిటికిన వెంకటకృష్ణ, న్యూస్‌టుడే, దేవరపల్లి



తండ్రి హమాలీ. తల్లి కూలీ. అక్కలిద్దరూ బాలకార్మికులు. ఉంటున్నది ఓ చిన్న గుడిసెలో. ఇలాంటి స్థితి నుంచి ఉన్నతస్థాయికి ఎదిగినవాళ్లు ఎంతోమందిని మనం చూసి ఉంటాం. బేతాళ వీరాస్వామి కూడా ఆ కోవలోకే వస్తాడు కానీ... ఆయన తన ఒక్కడి విజయంతోనే సంతృప్తిపడలేదు. తమ ఊళ్లోని అభాగ్యులంతా బాగుపడాలని ఆశపడ్డాడు. ఆ ఆశని రెండు తెలుగు రాష్ట్రాల్లోని నిరుపేదలకు తోడ్పడే ఆశయంగా మార్చుకున్నాడు! ఏటా రూ.కం లక్షల రూపాయల ఖర్చుతో వేలాది జీవితాల్లో వెలుగులు నింపుతున్నాడు. ఆ సేవా పథం ఇది...







చీపుర్లు కట్టిన కూలీ... లక్షలు దానం చేస్తున్నాడు!



తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలంలోని యెర్నపాడు అనే గ్రామం వీరాస్వామిది. ఆ పల్లెలో ఓ డాబా ఇంటి పంచన వేసిన చిన్న గుడిసె వాళ్లది. తండ్రి వెంకయ్య దగ్గర్లోని పండ్ల మార్కెట్‌లో హమాలీ. తల్లి వెంకమ్మ అడవులకెళ్లి రెల్లుగడ్డి తెచ్చి చీపుర్లు కట్టి ఊరూరా తిరిగి అమ్ముతుండేది. వీరాస్వామి అక్కలిద్దరూ ఆమెకి సాయపడుతుండేవారు. ఆరేళ్లు రాగానే అక్కలతో కలిసి బడికెళ్లడం మొదలుపెట్టాడు వీరాస్వామి. బడికి వెళ్లడం అన్నది పేరుకే కానీ... హాజరు తర్వాత ముగ్గురూ తల్లితోపాటూ పనులకే వెళ్లేవారు. పొలం పనుల్లోనూ, చీపుర్లు కట్టడంలోనూ సాయపడేవారు. జీడిమామిడి సీజన్ వస్తే రోజంతా ఆ గింజల్ని ఏరి... వ్యాపారులకో పడోపరకో తీసుకునేవాళ్లు. నాలుగో తరగతిదాకా వీరాస్వామి చదువు ఇలాగే సాగింది కానీ... ఆ ఏడాదే అతనిలోని అపార జ్ఞాపకశక్తిని గమనించారు టీచర్లు. ఏ విషయాన్నైనా ఒక్కసారి చదివితే యథాతథంగా గుర్తుపెట్టుకోగల ప్రతిభని గుర్తించారు. పోషకాహారం మాట పక్కనపెడితే... అతనికి మూడుపూటలా సరైన భోజనమూ లేదని తెలిసి ఊళ్లోనే ఉన్న సంక్షేమ హాస్టల్‌లో చేర్చారు. ఆరో తరగతిలోకి వచ్చాక సైన్స్ టీచర్ కమలమ్మ వీరాస్వామి బాగోగుల్ని చూసుకున్నారు. ఎనిమిదో తరగతి నుంచీ మరో సైన్స్ టీచర్ శేషయ్య ఆ బాధ్యతలు తీసుకున్నారు. పదో తరగతిలో స్కూలు టాపర్‌గా నిలిచాక భీమవరంలోని డీఎన్ఆర్ కాలేజీలో చేరాడు వీరాస్వామి. వీజు మళ్లీ శేషయ్య టీచరే కడితే... కాలేజీకి వెళ్లేందుకు కావాల్సిన కొత్త బట్టల్ని స్నేహితులు కొనిచ్చారు. ఇంటర్‌లో మంచి మార్కులు తెచ్చుకున్నాక...

ఉస్మానియాలో టీబెక్

మెకానికల్ ఇంజినీరింగ్‌లో సీటు సాధించాడు వీరాస్వామి. పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తూనే అక్కడ చదివాడు. ఉస్మానియాలో విద్యార్థి జీవితం వీరాస్వామిలో సామాజిక చైతన్యాన్ని... సేవా స్ఫూర్తినీ పాదుకొల్పింది. ఇంజినీరింగ్ చదువుతున్నప్పుడే యెర్నపాడులో 'మండల నవోదయ' సంఘాన్ని స్థాపించి... తన స్నేహితుల దగ్గర నిధులు సేకరించి పేద విద్యార్థుల అవసరాల్ని తీర్చసాగాడు. సేవాపథంలో వీరాస్వామి తొలి అడుగు అదే!

'పార్డ్' ప్రారంభం...

బీటెక్ తర్వాత వీరాస్వామికి కేంద్రప్రభుత్వానికి చెందిన భారత్ యంత్ర నిగమ్ లిమిటెడ్‌లో ఉద్యోగం వచ్చింది. దాంతో అతని కుటుంబ పరిస్థితే కాదు... ఊళ్లో నడుపుతున్న ట్యూషన్ సెంటర్‌ల పరిస్థితీ మారింది. పన్నెండేళ్లపాటు ప్రభుత్వోద్యోగం చేసిన వీరాస్వామి... ఆ తర్వాత నైజీరియాలోని ఓ ప్రైవేటు సంస్థలో చేరాడు. అట్నుంచి కువైట్‌కి వెళ్లాడు. అక్కడి ఉద్యోగ జీవితం ఆయన్ని సంపన్నుడిగా చేసింది. తనకి తిండిపెట్టిన ఊరికీ తనని మలచిన అక్కడి మనుషులకీ పెద్ద ఎత్తున ఏదైనా చేయాలనుకున్నాడు. చిన్ననాటి స్నేహితులందరితో కలిసి 'ప్రగతి అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్'(పార్డ్) సంస్థని స్థాపించాడు. 2011లో దేవరపల్లి మండలంలోని ఎనభై గ్రామాల్లో ఉచిత ట్యూషన్ సెంటర్‌ల ఏర్పాటుతో సేవలకు శ్రీకారం చుట్టాడు. ఆ తర్వాతి ఏడాది విలేజ్ నాలెడ్జ్ సెంటర్‌లు స్థాపించి... ఉచితంగా కంప్యూటర్ శిక్షణ అందివ్వడం ప్రారంభించాడు. ఇప్పటిదాకా ఆరువందల మంది ఇలా శిక్షణ పొందారు. అంతేనా, రెండు తెలుగురాష్ట్రాల్లోని తొమ్మిది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల కోసం ఆఫ్టర్ స్కూల్ ఎడ్యుకేషన్(ఏఎస్ఈ) కార్యక్రమాలని మొదలుపెట్టారు. తగినంత బోధన సిబ్బందిలేని ఈ స్కూళ్లలో 'పార్డ్' సంస్థే సొంత ఖర్చుతో టీచర్లని నియమించి ఆరేడువందల పేద విద్యార్థులకి సాయపడుతుంది. మహిళల స్వయం ఉపాధి కోసం కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాల్నీ నడుపుతున్నారు. ఇన్ని చేస్తున్నా ఓ దశలో వీరాస్వామిని 'నా తర్వాత ఈ సేవలు ఏం కావాలి?' అన్న ఆలోచన వేధించిందట. తాను చీప్ ఇంజినీరుగా ఉంటున్న అబుదాబీ ఆయిల్ కార్పొరేషన్ యాజమాన్యంతో ఈ విషయంపైన చర్చిస్తే- వాళ్లు తమ సీఎస్ఆర్ విభాగానికి ఆయన్నే హెడ్‌గా నియమించారు. దాని ద్వారా ఇటీవల దేవరపల్లి మండలం మొత్తానికీ ఉచిత అంబులెన్స్ సేవల్ని ప్రారంభించాడు! ఈ సేవలతో వీరాస్వామి ద్వారా అందుతున్న వితరణ ఏడాదికి రూ.50 లక్షలకు చేరింది. అందులో సగం దాకా ఆయన సొంత డబ్బే కావడం విశేషం!

– చిటికిన వెంకటకృష్ణ, న్యూస్‌టుడే, దేవరపల్లి



(c) eenadu